DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, డిసెంబర్ 31, 2025

## న్యూ ఇయర్ వేడుకల పేరుతో అరాచకాలకు చెక్

- డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- డీజేలు, అధిక శబ్దాలకు నో ఛాన్స్
- నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవు
- మైనర్ డ్రైవింగ్‌కు బ్రేక్ వాహనాలు ఇచ్చిన వారిపైనా కేసులు..
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సూచన


8లో




## యూరియా ఎరువులకు కొరత లేదు

- యాసంగి సాగుకు అవసరమైన ఎరువులు సరఫరా
- కలెక్టర్ జితేష్ వి. పాటిల్

8లో





# జగదభిరాముడు.. వైకుంఠధాముడై..

### భద్రాద్రిలో కనుల పండువగా ఉత్తరద్వార దర్శనం

- భద్రగిరిపై వైకుంఠ రామద ర్శనం.. ముక్కోటి పుణ్యఫలం
- మహావిష్ణువు అవతారంలో సాక్షాత్కరించిన శ్రీరాముడు
- స్వామివారిని వీక్షించి పరవ శించిన భక్తులు
- శ్రీరామనామస్మరణతో మార్మోగిన భద్రగిరి క్షేత్రం
- భద్రాచలంలో అట్టహాసంగా వైకుంఠ ఏకాదశి

వేదపండితుల మంత్రోచ్ఛరణలు.. ధూప దీపాల నడుమ.. జయజయ గంటలు మోగుతుండగా.. రామయ్య స్వామి గరుడ వాహనంపై, సీతమ్మవారు గజవాహనంపై, లక్ష్మణస్వామి హనుమత్ వాహనంపై వేంచేశారు. దివ్యతేజంతో వెలుగొందుతున్న స్వామివారు ఉత్తర ద్వారంలో దర్శనమివ్వగా.... వేకువజాము నుండే ఎదురుచూస్తున్న భక్తులు కనులారా వీక్షించి తన్మయత్వం పొందారు. విద్యుత్ దీపాలతో మిరిమిట్లు గొల్పుతున్న రామాలయ ప్రాంగణం.. పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణం... భక్తుల జయజయ ధ్వానాలు, శ్రీరామనామస్మరణ వెరసి భద్రగిరి భూలోక వైకుంఠంగా మారింది. ముక్కోటిని పురస్కరించుకుని శుక్రవారం తెల్లవారు జామున శ్రీసీతారామ చంద్రస్వామివారిని దర్శించుకుని భక్తులు పరవశించారు. - భద్రాచలం (డిడి9 వార్త)

2లో




## సమ్మక్క సారలమ్మ కీర్తి పెరిగేలా జాతర నిర్వహిస్తాం

12లో

- యుద్ధ ప్రతిపాదికన పనులను పూర్తి చేయాలి
- అధికారుల సమన్వయం తో జాతర విజయవంతం
- శిశు,పంచాయితీశా మంత్రి సీతక్క
- ఊరట్టం-కొండాయి రోడ్డు పరశీలన
- కాల్వపెల్లి-ఊరట్టంరోడ్డు పరశీలన
- పనులునాణ్యతగా చేయలని ఆదేశం





ఏటూరునాగారం క్రైం, డిడి 9 వార్త : శ్రీ సమ్మక్క సారలమ్మ కీర్తి ప్రతిష్ఠలు మరింత పెరిగేలా జాతర నిర్వహిస్తాం అన్నారు, జాతర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని, అధికారుల సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం జాతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా లతో కలిసి మంత్రి పరిశీలించారు. మేడారం హరిత హోటల్లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

## గుర్తుకొస్తున్నాయి

- గ్రీటింగ్ కార్డుల రోజులు
- చేతిరాత శుభాకాంక్షలలో దాగిన అనుబంధాలు
- వాట్సాప్ స్టేటస్‌ల్లో మసకబారిన మనుషుల స్పర్శ
- ఒక్క కార్డు వెనుక వేల జ్ఞాపకాలు
- ఫోన్ స్క్రీన్‌ల్లో చిక్కుకున్న స్నేహం

11లో






# జగదభిరాముడు..

# వైకుంఠధాముడై..

- భద్రగిరిపై వైకుంఠ రామదర్శనం.. ముక్కోటి పుణ్యఫలం
- మహావిష్ణువు అవతారంలో సాక్షాత్కరించిన శ్రీరాముడు
- స్వామివారిని వీక్షించి పరవశించిన భక్తులు
- శ్రీరామనామస్మరణతో మార్మోగిన భద్రగిరి క్షేత్రం
- భద్రాచలంలో అట్టహాసంగా వైకుంఠ ఏకాదశి

## భద్రాద్రిలో కనుల పండువగా ఉత్తరద్వార దర్శనం








**భద్రావలం డిసెంబర్ 30 ( డిడి9 వార్త )** వేదపండితుల మంత్రోచ్ఛరణలు.. ధూప దీపాల నడుమ.. జయజయ గంటలు మోగుతుండగా.. రామయ్య స్వామి గరుడ వాహనంపై, సీతమ్మవారు గజవాహనంపై, లక్ష్మణస్వామి హనుమత్ వాహనంపై వేంచేశారు. దివ్యతేజంతో వెలుగొందుతున్న స్వామివారు ఉత్తర ద్వారంలో దర్శనమివ్వగా.... వేకువజాము నుండే ఎదురుచూస్తున్న భక్తులు కనులారా వీక్షించి తన్మయత్వం పొందారు. విద్యుత్ దీపాలతో మిరిమిట్లు గొల్పుతున్న రామాలయ ప్రాంగణం.. పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణం... భక్తుల జయజయ ధ్వానాలు, శ్రీరామనామస్మరణ వెరసి భద్రగిరి భూలోక వైకుంఠంగా మారింది. ముక్కోటిని పురస్కరించుకుని శుక్రవారం తెల్లవారు జామున శ్రీసీతారామ చంద్రస్వామివారిని దర్శించుకుని భక్తులు పరవశించారు.

### ధూప, దీప, నైవేద్యాల నడుమ..

సరిగ్గా ఉదయం 5 గంటలకు గంటలు మోగుతుండగా వేదఘోష నడుమ వైకుంఠ ద్వారం తలుపులు తెరుచుకున్నాయి. ప్రత్యేకంగా అలంకరించిన ఉత్తర ద్వారంలో ధూప, దీప, నైవేద్యాల నడుమ శ్రీ సీతారామ లక్ష్మణ సమేతంగా రామయ్య స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. గంటసేపు ఉత్తర ద్వారంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నివేదన, ఫలనైవేద్యం, మంత్రపుష్పం సమర్పించారు. ఆ తర్వాత వేదపారాయణం జరిపారు. ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, ఆదర్శణ వేదాలను పండితులు పఠించారు. అనంతరం 108 ఒత్తుల తో స్వామివారికి హారతి ఇచ్చారు. శరణాగతి, దండకం అంతరం ద్వార దర్శనం ప్రాశస్త్యాన్ని దేవస్థానం ఆర్చకులు వివరించారు.

### వైభవంగా తిరువీధి సేవ

ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన అనంతరం శ్రీసీతారామలక్ష్మణ సమేతుడైన స్వామివారు తిరు వీరి సేవకు బయలుదేరి వెళ్లారు. గరుడ వాహనం పై స్వామి వారు, గజ వాహనంపై సీతమ్మవారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి వారు రాజవీధి మీదుగా తాతగుడి వరకు తిరువీధి సేవకు వెళ్లగా, వారికి ముందు చలవ చంప్రంలపై ఆండాళ్, అశ్వార్ దేవతలు ఊరేగారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్ఛరణల నరుడు స్వామివారి తిరువీధి సేవ వైభవంగా జరిగింది. వందలాది మంది భక్తులు వెంట నడువగా గోవింద రాజ ఆలయం వరకు వెళ్లిన స్వామివారు ప్రత్యేక పూజలు అందుకుని, తిరిగి రాజ వీరి మీదుగా గ్రామ ప్రదర్శన చేసి ఆలయానికి చేరుకున్నారు.

### ఉత్తరద్వారా దర్శనం ముక్కోటి పుణ్యఫలం

భద్రాచలంలో శుక్రవారం నిర్వహించిన ఉత్తర ద్వార దర్శనం నేత్రపర్వంగా సాగింది. తొలుత శ్రీ సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్రభాత సేవలు విశేష అభిషేకాలు జరిపారు. అనంతరం మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛ




రణల నడుమ స్వామివారు ఆలయ మర్యాదలతో వెండి గరుడ వాహనంపై ఉత్తర ద్వారంలోకి రాగా, దేవస్థాన హరిదాసులు శ్రీరామ కీర్తనలను పాడారు. ఆ తర్వాత స్థానాచార్యులు కేఈ స్థలశాలు వైకుంక ఏకాదశి ప్రాశస్త్యాన్ని వివరించారు. రామయ్య, సీత, లక్ష్మణ వాహనాల ప్రత్యేకతను తెలిపారు. వైకుంఠంలో వైకుంఠ. ఏకాదశి రోజు స్వామివారిని ముక్కోటి దేవ తలు దర్శించుకుంటారని, అందుకే వైకుంఠ ఏకాదశి రోజున స్వామి వారిని దర్శించుకుంటే ముక్కోటి దేవతలను దర్శించుకున్నంత పుణ్యఫలం వస్తుందని చెప్పారు. వైకుంఠం నుంచి సరాసరి భద్రగిరిపై ప్రత్యక్షమైన స్వామివారిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోయి వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం.

### వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో నిర్వహించిన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు, ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్ధవంతమైన ఏర్పాట్లు చేయగలిగామని తెలిపారు. ఈ ఉత్సవాల నిర్వహణలో సహకరించిన జిల్లా యంత్రాంగానికి, భక్తులకు, పాత్రికేయులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకకు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐ టి డి ఏ పి ఓ రాహుల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఏఎస్పీ విక్రాంత్ సింగ్, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ దొర తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు.









# తల్లిదండ్రుల గుండెల్లో భయం భయం..

డిసెంబర్ వస్తుందంటే కుటుంబ సభ్యుల్లో సహజంగానే భయం, ఆందోళన నెలకొంటుంది. కొత్త సంవత్సరం వేడుకల పేరుతో యువత మద్యం సేవించడం, అతి వేగంగా వాహనాలు నడపడం వంటి ఘటనలు జరుగుతాయేమోనన్న ఆందోళన తల్లిదండ్రుల్లో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో పోలీసులు, ఇతర డిపార్ట్మెంట్లు పలుమార్లు సూచనలు జారీ చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు . రోడ్డు భద్రత, నిబంధనలు పాటించాలనే విధానాన్ని స్పష్టంగా వివరించారు. అయినప్పటికీ ఈసారి యువత నిజంగా జాగ్రత్తలు పాటిస్తారా లేదా అన్న సందేహంతో కుటుంబీకులు భయాందోళనలో ఉన్నరు



- **యువత నిజంగా జాగ్రత్తలు పాటిస్తారా లేదా అన్న సందేహంతో కుటుంబీకుల భయం**
- **డిసెంబర్ 31 వస్తుంది అంటేనే కుటుంబీకుల్లో భయం, భయం..**
- **డిపార్ట్మెంట్ పరిధిలో ప్రజలకు పలుమార్లు అవగాహన కార్యక్రమాలు... కల్పించినప్పటికీ భయం ..**
- **కొత్త సంవత్సరం వేడుకల పేరుతో యువత రోడ్లపైకి రాకూడదు...**

**పినపాక, డిసెంబర్ 30 (డి డి 9 వార్త) ఆర్సి:**

ఈ సంవత్సరం డిసెంబర్ 31 వస్తుంది అంటే చాలా కుటుంబాల్లో సహజంగానే భయం, ఆందోళన వాతావరణం నెలకొంటోంది. కొత్త సంవత్సరం వేడుకల పేరుతో యువత రోడ్లపైకి రావడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతి వేగం, శబ్ద కాలుష్యం వంటి ఘటనలు ఎక్కువగా జరుగుతాయనే భయం తల్లి దండ్రులు, కుటుంబ సభ్యుల్లో కనిపిస్తోంది. గత సంవత్సరాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాలు, గొడవలు, అపశృతులను గుర్తు చేసుకుంటూ ఈసారి కూడా అలాంటివే జరుగుతాయేమోనన్న ఆందోళన ప్రజలను వెంటాడుతోంది.

ఈ నేపథ్యంలో పోలీస్ శాఖ, రవాణా శాఖ, ఇతర విభాగాలు కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు పలు సూచనలు ఇస్తున్నాయి. మద్యం సేవించి వాహనం నడపరాదని, హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, వేగ పరిమితులు పాటించాలని, అనుమానాస్పద పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. అలాగే యువత హద్దులు దాటకుండా వేడుకలు జరుపుకోవాలని, కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో పెట్టుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

అయితే అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నప్పటికీ, ప్రజల్లో భయం పూర్తిగా తొలగడం లేదు. ముఖ్యంగా పిల్లలు బయటికి వెళ్తే సురక్షితంగా తిరిగి వస్తారా అనే సందేహంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో రోడ్లపై తిరగాలంటేనే చాలామంది వెనుకడుగు వేస్తున్నారు. డిసెంబర్ 31 ఆనందంగా, సురక్షితంగా గడవాలంటే అధికారులు కఠినంగా నిబంధనలు అమలు చేయడంతో పాటు, ప్రజలూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు..



# ముక్కోటి మహోత్సవం మహా అన్న దాన సంతర్పణ కార్యక్రమం

- **నారాయణపురం రమా సహిత సత్యనారాయణ స్వామిదేవస్థానం నందు ఆలయ కమిటీ అధ్యక్షులు నారదాసు పూర్ణచంద్ర రామారావు చిన్నంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సామూహిక రమాసహిత సత్యనారాయణ**
- **స్వామి సామూహికవ్రత ఉత్సవాలు**
- **మహా అన్నదాన సంతర్పణకార్యక్రమం**

**అశ్వరావుపేట :(డిడి వార్త9)**

నారాయణపురంలో కొలువైన శ్రీ కోదండరామ రమా సత్యనారాయణ స్వామి ఆలయంలో ముక్కోటి మహోత్సవ భాగంగా శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో తెల్లవారుజామున నాలుగు గంటలకు అర్చకులు సాయి పంతులు,వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో ఉత్తర ద్వార దర్శనం పెద్ద ఎత్తున భక్తులు దర్శనం చేసుకున్నారు . ఉదయం 11 గంటల నుంచి సామూహిక వ్రతములో 30 జంటలు పాల్గొన్నారు వీరుని ఆలయ ప్రధాన అర్చకులు బాసుమంచి సంతోష్ శర్మ మంత్రోక్షణ తో అంగరంగ వైభవంగా నిర్వహించినారు

ఇందుకు వ్రతంలో కూర్చున్న జంటలకు బోయినపల్లి చెన్నకేశవ రావు దంపతులు పసుపు కుంకు వస్త్ర దానం చేసినారు మరియు గ్రామ ప్రజలకు అన్నసమారాధన కార్యక్రమం గ్రామ పెద్దలైన నులకాని శ్రీనివాసు ,కేశెట్టి ప్రసాదు, కంచర్ల ప్రసాదు, పసుపులేటి సుబ్బారావు వారి యొక్క సహకారంతో అన్న సమారాధన నిర్వహించినారు ఈ యొక్క కార్యక్రమానికి వందల మంది భక్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు మడకం ఆంధ్రయ్య ,చందా లక్ష్మీనరసయ్య, నిర్మల పుల్లారావు ,చిన్నంశెట్టి వెంకట నరసింహం ,ఆకుల శీను, కూకటి రామారావు ,చెడే రాంబాబు, చందు వెంకట ముసలయ్య ,చందా చిన్న రామారావు ,చిన్నంశెట్టి నాగేంద్ర, పసుపులేటి నరేష్, మరియు గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ

- **56వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా**
- **మా దేహం ముక్కలైన.. దేశాన్ని ముక్కలు కానివ్వం: జిల్లా ఉపాధ్యక్షులు కొప్పల రవీందర్**

**భద్రాచలం, డిసెంబర్ 30 డిడి9 వార్త**

స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం నినాదాలతో విద్యార్థి లోకాన్ని చైతన్యపరుస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (SFI) 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భద్రాచలంలో అట్టహాసంగా జరిగాయి. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఎస్ఎఫ్ఐ జెండాను జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. 1970 డిసెంబర్ 30న కేరళలోని త్రివేండ్రంలో ఆవిర్భవించిన ఎస్ఎఫ్ఐ, నేడు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందని కొనియాడారు. విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న ఏకైక శక్తి ఎస్ఎఫ్ఐ అని అన్నారు.

**ప్రభుత్వ విద్యా రంగంపై కుట్రలు:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, నేటికీ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం విచారకరమని మండిపడ్డారు. తక్షణమే బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించి, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చందు, వర్ధన్, ప్రశాంత్, కార్తీక్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఆపరేషన్ స్మైల్ – XII పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డా. శబరీష్

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 30:**

జిల్లాలో బాలల భవిష్యత్తును కాపాడే దిశగా "ఆపరేషన్ స్మైల్ - XII" కార్యక్రమా పోస్టర్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడం, పిల్లల రక్షణ, పునరావాసం మరియు వారి హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు ఎస్పీ తెలిపారు. జనవరి 1 నుండి 31, 2026 వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో పోలీసు శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యాశాఖ, ఆరోగ్య శాఖ, చైల్డ్ లైన్ (1098), జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏ హెచ్ టి యు), షీ టీమ్స్, భరోసా కేంద్రం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యుసి) తదితర విభాగాలు సమన్వయంతో పనిచేయనున్నాయి.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "ప్రతి బాలుడు గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉన్నాడు. బాలల చిరునవ్వును కాపాడటమే ఆపరేషన్ స్మైల్ యొక్క ప్రధాన లక్ష్యం. బాల కార్మిక వ్యవస్థపై రాజీ పడేది లేదు" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమ లక్ష్యాలు బాల కార్మికులను గుర్తించి రక్షించడం ,బాధిత పిల్లలకు పునరావాసం కల్పించి విద్యలో చేర్చడం,బాలలపై జరిగే అక్రమ రవాణా, దోపిడీ, దౌర్జన్యాలను అరికట్టడం, ప్రజల్లో అవగాహన పెంపొందించడం,ప్రజలు ఎవరైనా బాల కార్మికులు లేదా పిల్లలపై జరుగుతున్న అక్రమాలను గమనిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



# ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీ స్వామి వారిని దర్శించుకున్న ఆర్‌జి–3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు దంపతులు

**మంథని, డిసెంబర్ 30(డిడి 9 వార్త);**

మంథని నియోజకవర్గం రామగిరి మండల పరిధిలోని సెంటెనరి కాలనీ టౌన్‌లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ కోదండ రామాలయం, శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఆర్‌జి-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు దంపతులు ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ పూజారులు శాలువా కప్పి, అక్షింతలు వేసి దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆర్‌జి-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలను ఆర్‌జి-3 ప్రజలందరికీ తెలియజేశారు.



## "మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోకండి" – జిల్లా ఎస్పీ డా. శబరీష్.

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 30:**



డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ కోరారు.ఈ సందర్భంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎస్పీ ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. డిసెంబర్ 31, జనవరి 1 తేదీల్లో డీజే కార్యక్రమాలకు జిల్లాలో ఎలాంటి అనుమతి లేదనీ, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్షార్హులు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.రోడ్లపై కేకలు వేయడం, ఓవర్ స్పీడ్‌తో వాహనాలు నడపడం నిషేధం.మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలనీ,రోడ్లపై క్రాకర్స్ కాల్చడం, కేకులు కట్ చేయడం నిషేధమని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.మద్యం మత్తులో అసభ్య ప్రవర్తనను సహించబోమని, ముఖ్యంగా మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలని హెచ్చరించారు.డిసెంబర్ 31 ప్రతి సంవత్సరం వస్తుంది... కానీ ప్రాణం ఒక్కటే" అని గుర్తు చేస్తూ, ప్రజలు బాధ్యతాయుతంగా ప్రవర్తించి పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

- **కన్నుల పండువలా స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం**
- **దర్శించి పులకించిన భక్తజనం**

**మణుగూరు. డిసెంబర్ 30 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా మణుగూరు మండలంలోని శైవ క్షేత్రాల్లో మంగళవారం నాడు ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో అభిషేకాలు, పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. భక్తులు వేకువ జాము నుండే ఆలయాలకు పోటెత్తారు. పి వి కాలనీ లోని కోదండ రామాలయం,కూనవరం గ్రామం లోని సీతా లక్ష్మణ సమేత రామాలయం,అరుంధతి నగర్ లోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయం మరియు సమితిసింగారం గ్రామపంచాయతీ లోని రామాలయం లలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తుల కోసం ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది.

కూనవరం రామాలయంలో గీతా ధర్మ ప్రచార సేవా సమితి మణుగూరు వారి ఆధ్వర్యంలో నగర సంకీర్తన,శోభాయాత్ర మరియు హనుమాన్ చాలీసా,భగవద్గీత పద్దెనిమిది అధ్యాయాలు సంపూర్ణ పారాయణం చేయడం జరిగింది .అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈరోజు



పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయ స్థలదాత,ధర్మకర్త అయిన అంచ.వెంకటేశ్వరరావు లక్ష్మి దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీ సీతారామచంద్ర స్వామి సంపూర్ణ అనుగ్రహం కలగాలని ఆలయ అర్చకులు దీవించారు.

## వందేళ్ల ఓంకార్ ఉత్సవాలు

- **కమ్యూనిస్టు ఉత్సవాల స్ఫూర్తితో ముందుకు సాగుదాం**
- **యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**
- **జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ది:30122025 రోజున యంసిపిఐ (యు) ములుగు జిల్లా కమిటీ సమావేశం మండల కేంద్రము జెడి మల్లంపల్లి లో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న అనేక పరిణామాల నేపథ్యంలో భారతదేశంలో వస్తున్న పరిణామాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజా ఉద్యమాలు నిర్మాణం చేయాలని అన్నారు. భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్లు అయినాయి అని, యంసిపిఐ(యు) నిర్మాత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు జరుగుతున్న సందర్భం అని ఈ చారిత్రక నేపథ్యం లో యంసిపిఐ (యు) పార్టీ దేశం లో కమ్యూనిస్టు పార్టీ ల విజయ అపజయాలను సమీక్షించి దేశ వ్యాప్తంగా చీలిన కమ్యూనిస్టు ఉద్యమం ను ఐక్యం చేసె బాధ్యతను యంసిపిఐ(యు) తన బాధ్యతగా తీసుకుని ముందుకు వెళుతున్నదని ఆ క్రమంలో పార్టీ లో 2018 నుంచి భిన్నాభిప్రాయాలు కలిగి వేరు వేరుగా ఉన్న కామ్రేడ్సు ను ఏకం చేస్తూ 2026 ఫిబ్రవరి 23,24 తేదీలలో రాజస్థాన్ జోద్ పూర్ ఆలిండియా యూనిటి కన్వెన్షన్ జరుగుతుంది. అని, యంసిపిఐ(యు) ఆర్ యం పి ఐ ల ఆద్వర్యంలో ఏర్పడ్డ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడానికి ముందు ప్రజా సంఘాల ఏకీకరణ చేయడానికి 2026 ఏప్రిల్ 11,12,13 తేదీలలో పంజాబ్ జలంధర్ లో ఆలిండియా యువజన ఐక్య మహాసభ లను నిర్వహించడం జరుగుతుందని, 2026 మే 12,13,14 తేదీలలో వరంగల్ లో ఆలిండియా రైతు ఐక్య మహాసభ లను నిర్వహించడం జరుగుతుంది. అని ఇంకా ఇతర కమ్యూనిస్టు పార్టీలను ఏకం చేయడానికి ఈ వందేళ్ళ కమ్యూనిస్టు ఉత్సవాలు స్పూర్తిగా, అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు సందర్భంగా కమ్యూనిస్టు వామపక్ష శక్తులను సమీకరించి ఉద్యమాలు నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తున్నది. ఈ సందర్భంగా దేశం లో పెరుగుతున్న మతోన్మాద పాసిసిజానికి వ్యతిరేకంగా 2026 మార్చి 23 న చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యంసిపిఐ(యు) నిరంతరం ప్రజల కోసం ప్రజల మధ్య పని చేస్తున్న క్రమంలో దొరలు పెత్తందారులు, పెట్టుబడి దారులు, భూస్వామ్య గుండాలు పార్టీ కి చెందిన 150 కార్యకర్తల ను దారుణంగా హత్య చేశారని వారిలో ములుగు ప్రాంతంలో మహ్మద్ సర్వర్, గుండ్ల సోమయ్య లాంటి ముఖ్య నాయకులను దారుణంగా హత్య కావించారు. నిత్య నిర్బంధం చేశారని అయిన పార్టీ మొక్క పోని దైర్య సాహసాలు ప్రదర్శించి ప్రజల మధ్య ప్రజల కోసం పని చేస్తున్న ది అని రానున్న కాలంలో కమ్యూనిస్టు ఉద్యమం బలోపేతం అవుతుందని పార్టీ కార్యకర్తలు క్షేత్ర స్థాయిలోకి వెళ్ళాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాస రాజన్న, మాదాసు ఆదిరెడ్డి, బొమ్మిడ రాజమౌళి, సింగిరెడ్డి రాంరెడ్డి, వేముల శ్రీనాథ్ లు పాల్గొన్నారు.



## నాగేపల్లి ఐదో వార్డు సభ్యురాలు సాహిత్య నరేష్ ప్రజల్లోకి...

**మంథని డిసెంబర్ 30(డిడి 9 వార్త);**

రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామం ఐదో వార్డుకు చెందిన వార్డు సభ్యురాలు సాహిత్య నరేష్ తమ వార్డులో ఇంటింటా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వార్డులో నెలకొన్న సమస్యల గురించి స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

వార్డులో తాగునీరు, రహదారులు, పారిశుధ్యం తదితర సమస్యలను ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలన్నింటినీ గ్రామపంచాయతీ సమావేశంలో చర్చించి, పరిష్కారం కోసం కృషి చేస్తానని వార్డు సభ్యురాలు సాహిత్య నరేష్ ప్రజలకు హామీ ఇచ్చారు.

ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని, ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు.

## ఘనంగా లద్నాపూర్‌లో ముక్కోటి ఏకాదశి వేడుకలు

**మంథని, డిసెంబర్ 30 (డిడి 9 వార్త);**

రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామంలో శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కల్పించారు.

ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు సముద్రాల శ్రీనివాసచార్యులు, అర్చకులు సముద్రాల అభిమన్యు లు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్తర ద్వార దర్శనంతో పుణ్యం లభిస్తుందని నమ్మే భక్తులు ఉదయం నుంచే ఆలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడగా, నిర్వాహకులు సక్రమ ఏర్పాట్లు చేపట్టి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



# ములుగు లో వైభవంగా ముక్కోటి ఏకాదశి పూజలు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు పట్టణంలో గల శ్రీక్షేత్రం ఆలయం లో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి నీ పురస్కరించుకొని చాలా ఘనంగా భక్తుల కోలాహాలం మధ్యన స్వామివారికి ఆలయ అర్చకులు పొడిచేటి శేషాచార్యులచే పూజలు నిర్వహించడం జరిగాయి. ఉదయం 4 గంటలకు స్వామివారికి పంచామృతాలతో, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు విష్వక్సేన పూజ, పుణ్యావహచనం నిర్వహించి. 21 కలశాలతో అభిషేకం చేసి తదనంతరం నూతన పట్టు వస్త్రాలతో అలంకరణ చేసి స్వామి వారికి పల్లకి సేవ ను నిర్వహించారు. తదంతర భక్తుల దర్శనార్థం ఉత్తర దిశగా ఉత్తర ద్వారం ద్వారా భక్తులను స్వామివారిని కనులారా తిలకించి ఆశీస్సులను పొందునట్లు చేయడం జరిగింది. ఇందులో భక్తులు కూడా సుమారు 500 మంది పైగా భక్తులు పూజలో పాల్గొన్నారు. పూజల అనంతరం స్వామివారికి ప్రధాన ఆలయం చుట్టూ పల్లకి సేవ ద్వారా ఐదు ప్రదక్షిణలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గంద్రకోట కుమార్, దంపతులుగా తోటా తిరుపతి, కొత్తపల్లి బాబురావు ఓదెల రమేష్,గంధం మహేందర్, విజేందర్, ఇమ్మడి రమేష్, గొర్రె అంకుస్, ఓజ్జల లింగన్న జనగాం బాబురావు, నూనె అశోక్,సాదు రాజు, పినగాని శ్యామ్, లింగాల శ్రీను, పోరిక రాము, శంకరయ్య, , ఎలుకతుర్తి రాజన్న, జెల్లా అశోక్,ఆకుల రవి, శంకేసి జగదీష్,అక్కినపల్లి ఓం ప్రకాష్, శీలం రాము, సల్పాల శ్రీహరి , గుండ్రెటి శ్రీను, జక్కుల సాంబయ్య, పి నగేష్ తదితరులు దంపతులుగా పాల్గొన్నారు.





# చిన్నారిని ఆశీర్వదించిన గడ్డం భద్రయ్య

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంకు చెందిన అటవీ శాఖలో పనిచేస్తున్న సయ్యద్ మీర్ కుమారుడి చిన్న కుమార్తె 21వ (ఊయల) కార్యక్రమానికి భూపాల్ నగర్ వార్డు సభ్యులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం భద్రయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వెంట సయ్యద్ అమీర్, ఫరీద్ పాషా, అక్తర్ పాషా, హబీబ్ మియా, మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయానికి వంట పాత్రలు బహూకరణ

**మంథని, డిసెంబర్ 30: (డిడి 9 వార్త);**

మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన ఇన్సూరెన్స్ ఏజెంట్ జెట్టి చందుమంగ దంపతులు వంట పాత్రలను మంగళవారం బహూకరించారు.

ప్రతి ఏటా అయ్యప్ప దీక్ష పరుల కోసం అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతిరోజు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తుండడంతో ఇలాంటి లోటుపాట్లు జరగకుండా రెండు పెద్ద వంట పాత్రలను తమవంతుగా అయ్యప్ప స్వామి దేవాలయానికి అందజేయడం జరిగిందని జెట్టి చందుమంగ దంపతులు తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష కార్యదర్శులు ఓడ్నాల శ్రీనివాస్, నూకల శంకర్, ఆలయ నిర్వాహకులు మల్క రామారావు, జక్కుల చంద్రశేఖర్, ఎమ్ఎస్ రెడ్డి, వెంగళదాసు ఐలయ్య, గుండా రాజు లతోపాటు అయ్యప్ప దీక్ష పరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అగ్నిప్రమాద బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలి...

- **మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని, డిసెంబర్ 30(డిడి 9 వార్త);**

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితుడు ఇందారపు విజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కోరారు. మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన ఇందారపు విజయ్ ఇంట్లోఅగ్నిప్రమాదం జరిగి పూర్తిగా దగ్దం అయ్యాయి. ఆ ఇంటిని సందర్శించి పరిశీలించిన ఆయన విజయ్ కుటుంబాన్ని పరామర్శించారు. అగ్నిప్రమాదంలో ఇంట్లోని వస్తువులు, బట్టలు, నగదు, నగలు సర్వం కోల్పోయాడని, ప్రభుత్వం, అధికారులు తగిన సాయం అందించాలని అన్నారు.



# రాజాపూర్ పంచాయతీ కార్యదర్శిపై తీవ్ర ఆరోపణలు

**మంథని, డిసెంబర్ 30:(డిడి 9 వార్త);**

రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజల నుండి వసూలు చేసిన ఇంటి పన్నులు (హౌస్ ట్యాక్స్) మరియు ఇతర పన్నుల మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాలో జమ చేయకుండా తన వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకున్నాడని గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేశారు.

ఈ మేరకు రాజాపూర్ గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి గత కొన్ని రోజులుగా గ్రామ ప్రజల నుంచి పన్నులు వసూలు చేసి, వాటిని ప్రభుత్వ ఖాతాలో జమ చేయకపోవడం వల్ల గ్రామపంచాయతీకి భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని వారు పేర్కొన్నారు.

ఈ అంశంపై జనరల్ బాడీ మీటింగ్‌లో ప్రశ్నించగా, కార్యదర్శి సమాధానం దాటవేసి, గతంలో వసూలు చేసిన పన్నుల వివరాలు వెల్లడించలేదని గ్రామస్తులు తెలిపారు. అయితే పెండింగ్ బిల్లులు, ఖాతాల పేరుతో సుమారు రూ.8 లక్షల వరకు అప్పులు ఉన్నట్లు చూపించడం పలు అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు.

గ్రామ ప్రజల నుండి వసూలు చేసిన పన్నుల మొత్తాన్ని గ్రామ అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల కోసం మాత్రమే వినియోగించాల్సి ఉండగా, వాటిని దుర్వినియోగం చేయడం చట్ట విరుద్ధమే కాకుండా ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, రాజాపూర్ పంచాయతీ కార్యదర్శిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను గ్రామ ప్రజలు కోరారు.





# నట్టల నివారణ మందులు

**చిట్యాల డిసెంబర్ 30**
**(డి డి 9 న్యూస్ )**

చిట్యాల మండలం లోని గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు వేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని చిట్యాల గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి అంతులు , ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ నట్టల నివారణ కార్యక్రమాన్ని చిట్యాల మండల లోని గొర్రెల మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. చిట్యాల ప్రాంతీయ పశువైద్య శాల అసిస్టెంట్ డైరెక్టర్ వెంకన్న మాట్లాడుతూ నట్టల నివారణ మందులు త్రాగిపించుకోవడం వలన గొర్రెలు మేకల లో నత్తలు నుంచి జీవాలు రక్షణ తో పాటు ఆరోగ్యముగా, అధిక బరువు పెరగడం జరుగుతుంది అని సూచించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న చిట్యాల మండల పశు వైద్య అధికారి అజయ్ మాట్లాడుతూ చిట్యాల మండలం లోని దాదాపు 2000 జీవాలకు నట్టల మందు ఇవ్వడం జరిగినది అని తెలిపారు. చిట్యాల మండలం లోని అన్ని గ్రామాలలో ని గొర్రెల, మేకల పెంపకం దారులు ఈ కార్యక్రమాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశు వైద్య సహాయ సిబ్బంది కవిత , దివ్య , కరుణాకర్ , రాజేందర్ రెడ్డి,గొర్రెలు, మేకల పెంపకం దారులు పాల్గొన్నారు.

# పౌరుల హక్కులపై అవగాహన

**మంథని డిసెంబర్ 30(డిడి 9 వార్త);**

మంథని నియోజకవర్గం లోని ముత్తారం మండలం ఓడేడు గ్రామ పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ కాలనీ యందు పౌరుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయాలను, రాజ్యాంగం యొక్క విలువలను, రాజ్యాంగంలో ఉన్న ప్రాథమిక హక్కులను, అంటరానితనం నిషేధంపై అవగాహన కల్పించడం జరిగింది. దీనితోపాటు చదువు యొక్క ప్రాముఖ్యత, ఉద్యోగాలలో ఉన్న రిజర్వేషన్స్ మరియు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్, వార్డు సభ్యులు దాసరి దామోదర్, మహమ్మద్ ఖాజా, రత్న రాజేశ్వరి, కారోబార్ ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజన్ బాబు, ఏఎస్ఐ సత్తయ్య, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రశాంత్, గ్రామ పోలీసు అధికారి వెంకటరెడ్డి, గ్రామ పాలన అధికారి కుమారస్వామి, సిఆర్పి సమ్మయ్య మరియు అంబేద్కర్ కాలనీ ప్రజలు హాజరైనారు.





# మిత్రులకు సన్మానం

**చిట్యాల డిసెంబర్ 30 ( డి డి 9 న్యూస్ )**

చిట్యాల మండలంలో ని ఏలేటి రామయ్య పల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన 1998 99 బ్యాచ్ కు సంబంధించిన తమ తోటి మిత్రుడు కొడారి అశోక్ ని,రామచంద్రపురం గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా ఎన్నికైనటువంటి సిరిపురం నర్సింగం ను మిత్రులు ఘనంగా సన్మానించారు. అన్ని రంగాలలో ఉన్న మిత్రులతో పాటు రాజకీయ రంగంలోకి వచ్చిన తమతో పాటు చదువుకున్న మిత్రులు సర్పంచిగా,ఉప సర్పంచ్ గా ఎన్నికవ్వడం పట్ల మిత్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వారి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని గ్రామ ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో మిత్రులు తాటిపల్లి శ్రీనివాస్,బాలవెని రాంబాబు, తూముల విజేందర్,ఈగ శ్రీధర్ బాబు, కోడెల అశోక్,గోల్కొండ మొగిలి,సాదా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి ప్రధాత మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, డిసెంబర్ 30:(డిడి 9 వార్త)**

అభివృద్ధి ప్రధాత తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల మంత్రి శ్రీధర్ బాబు అని గుమ్మనూరు గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్ పేర్కొన్నారు. మంగళవారం మంథని మండలం గుమ్మనూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. గుమ్మనూరు గ్రామ అభివృద్ధికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెరిక కుల సంఘం ఉపాధ్యక్షుడిగా నరేష్ ఎన్నిక

**మంథని, డిసెంబర్ 30 :(డిడి 9 వార్త);**



పెరిక కుల సంఘం మంథని మండల ఉపాధ్యక్షులుగా ముత్తినేని నరేష్ ను తెలంగాణ రాష్ట్ర పెరికకుల సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్ మంగళవారం ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి, మండల అధ్యక్షుడు తమ్మిశెట్టి రమేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- **ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**భూపాలపల్లి డిసెంబర్ 30 ( డిడి 9వార్త )**

జిల్లావ్యాప్తంగా 31 డిసెంబర్ రాత్రి,నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించుకునే వేడుకలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి జరుపుకోవాలని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రజలకు సూచించారు. ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా వేడుకలు నిర్వహించాలని ఒక ప్రకటనలో తెలిపారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతిభద్రతలకు భంగం కలగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.రాంగ్ సైడ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, స్పీడ్ రేసింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలు చట్టవిరుద్ధమని, వీటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే, వారిపై మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. పోలీస్ అనుమతులు



లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు, ఈవెంట్లు, బహిరంగ కార్యక్రమాలు నిర్వహించరాదని, జిల్లావ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని గుర్తు చేశారు. ప్రైవేట్ ఈవెంట్లు నిర్వహించదలచిన వారు తప్పనిసరిగా పోలీస్, ఎక్సైజ్ శాఖల అనుమతులు పొందాలని సూచించారు. రోడ్లపై కేక్ కటింగ్‌లు చేయడం, టపాకాయలు వెలిగించడం, బైక్ రేసింగ్‌లు నిర్వహించడం చట్టప్రకారం నేరమని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇళ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాల్లో స్పీకర్లు, సౌండ్ బాక్సులు, మైక్ సిస్టమ్‌లు ఏర్పాటు చేయాలంటే పోలీస్ అనుమతులు తప్పనిసరి అని స్పష్టం చేశారు. జిల్లా లోని ప్రతి మండల పరిధిలో ఒకే నిబంధనలు అమల్లో ఉంటాయని తెలిపారు. యువత నిబంధనలను పాటిస్తూ, బాధ్యతాయుతంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకుని, పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.

# హాస్టల్ వార్డెన్ సస్పెండ్

**భూపాలపల్లి డిసెంబర్ 30( డిడి 9 వార్త )**

జిల్లా కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థిని కొట్టిన ఘటనపై వార్డెన్ ను సస్పెండ్ చేసి పోలీస్ కేసు నమోదు చేసినట్లు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్సి హాస్టల్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో ముఖాముఖీ అయ్యి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిగ్రీ చదువుతున్న హాస్టల్ విద్యార్థిని కొట్టడం చాలా బాధాకరమని, తక్షణమే ఎస్సి అభివృద్ధి అధికారి ద్వారా విచారణ నిర్వహించి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి వార్డెన్ పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. హాస్టల్‌లో జరిగిన ఈ ఘటనపై ప్రాథమిక విచారణ అనంతరం, విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు బాధ్యతారాహిత్యం



గా వ్యవహరించినందుకు వార్డెన్‌ను తక్షణమే సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు బాధ్యురాలిపై శాఖాపరమైన చర్యలే కాకుండా, క్రిమినల్ కేసు కూడా నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సంక్షేమ అధికారిని ఈ ఘటనపై ప్రత్యేక విచారణాధికారిగా నియమించామని, ఇప్పటికే హాస్టల్‌ను సందర్శించి, విద్యార్థినులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించామన్నారు.

బాధిత విద్యార్థినికి హాస్టల్ లోని ఇతర విద్యార్థినులకు తగిన కౌన్సెలింగ్ ఇచ్చి, వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. హాస్టల్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు రెసిడెన్షియల్ స్కూళ్లలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేసేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు.

విద్యార్థుల భద్రత ప్రథమ ప్రాధాన్యతని, చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్ట పరంగా కఠినంగా శిక్షించబడతారని ఆయన స్పష్టం చేశారు. హాస్టల్ లో ప్రవేశించిన వ్యక్తి ఎవరు అనేది విచారణ జరుగుతున్నదని, విచారణ నివేదిక రాగానే సంబంధిత వ్యక్తిపై పోలీస్ కేసు నమోదుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్సీ అభివృద్ధి అధికారి ఇందిర, సంక్షేమ అధికారి మల్లేశ్వరి, డీఈఓ రాజేందర్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ గోదాంలో బ్లాక్ దందా ను ఆపాలి

- **తక్షణమే టెండర్ నిర్వహించాలి**
- **సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ డిమాండ్**

**చిట్యాల డిసెంబర్ 30 : (డిడి 9 వార్త )**

చిట్యాల మండల కేంద్రంలోని హెచ్ పీ గ్యాస్ గోదాంకు టెండర్ వేయాలని అందులో జరుగుతున్న బ్లాక్ దందాను ఆపాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఆయన మండల కేంద్రంలో విలేకరుల తో మాట్లాడుతూ చిట్యాల హెచ్ పి గ్యాస్ గోదాం నిర్వాహకులు రూ. 875 గల గ్యాస్ మొద్దును వినియోగదారులకు షాపు వాళ్లకు అక్రమంగా రూ. 1000 నుండి 1100 వరకు అమ్ముకుంటున్నారని వినియోగదారుల నుండి అక్రమంగా ఎక్కువ డబ్బులు వసూలు చేస్తూ వారిని మోసం చేస్తున్నారని తెలిపారు. మండల పౌర సరఫరాల శాఖ అధికారి ఇదంతా జరుగుతున్న చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. చిట్యాల హెచ్ పీ గ్యాస్ గోదాం నిర్వాహకులు ప్రజలను



దోచుకుంటున్నారని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో హెచ్.పీ గ్యాస్ గోదాం వాళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని టెండర్ వేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ తతంగంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంబాల అశ్వద్ధామ, రాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక రామాలయంలో ఉత్తర ద్వార దర్శనం

- **కన్నుల పండుగగా సాగిన ఏకాదశి పర్వదినం.**

**పినపాక, డిసెంబర్ 30 ( డి డి 9వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలో రామాలయం నందు వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శన వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలోని మహిళలు ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో సుందరంగా తీర్చిదిద్దారు. పరిసర గ్రామాల ప్రజలు వైకుంఠ ఏకాదశి పర్వదినాన పినపాక మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, శ్రీరామనామ జపంతో తెల్లవారుజాము నుంచే దర్శనం చేసుకోగా ఆలయ కమిటీ సభ్యులు తగు ఏర్పాట్లను చేశారు . ఈ సందర్భంగా రామాలయం వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్రప్రగడ రామమూర్తి , ఆలయ పురోహితులు పత్రి వినోద్ కుమార్ మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాల్లో పవిత్రమైన రోజుల్లో వైకుంఠ ఏకాదశి ఒకటి అని, దీనిని ముక్కోటి ఏకాదశి అంటారని, ఈ రోజున స్వామివారిని దర్శించుకుంటే జన్మ జన్మల పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అని అన్నారు. డిసెంబర్




30వ తేదీన జరుపుకునే ఉత్తర ద్వార దర్శనానికి ప్రత్యేకత ఉందని, ఈరోజు శ్రీ మహావిష్ణువుకి ఎంతో ప్రీతికరమైనదని, మోక్షమార్గాన్ని మానవజన్మకు చూపించే అద్భుతమైన పవిత్ర దినంగా ప్రతి ఒక్క హిందువు భావిస్తాడని తెలిపారు. ఉత్తర ద్వార దర్శన కార్యక్రమానికి హాజరైన భక్తుల కనుగుణంగా ఏర్పాట్లను చేసిన ఆలయ కమిటీని ప్రజలు అభినందించారు...

# ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు యూరియ సరఫరా చేయాలి

- **బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పోరిక గోవింద్ నాయక్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వెంకటాపూర్ మండల అధ్యక్షులు రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరై పలువురు కార్యకర్తలతో కలిసి ఈ సందర్భంగా మాట్లాడినారు యాసంగి పంట మొదలై రైతులు నార్లు పోసుకొని పంట పొలాలు సాగు చేసే క్రమంలో రైతులకు యూరియా కోసం సరఫరా కేంద్రాల వద్ద రైతులు అరిగోసుల పడుతున్నారని కొన్ని ప్రాంతాలలో తెల్లవారుజామునుండే రైతులు క్యూ లైన్ లలో నిలుచుండి తెల్లవారేసరికి ఒక బస్తా యూరియ దొరికే పరిస్థితి ఉంది అని అన్నారు మరి కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వం గ్రోమోర్ ద్వారా యూరియా బస్తా తీసుకుంటే మరికొన్ని ఎరువులు ఇతర ఎరువులు తీసుకోవాలని



షరతులు పెడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో రైతులకు అనేక రకాలుగా హామీలు ఇచ్చి రైతును రాజు చేస్తానని రైతులకు ఎలాంటి కష్టాలు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చూసుకుంటానని గొప్ప గొప్ప మాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు రైతులు యూరియా కోసం బారులుగా లైన్లలో నిలబడి ఉంటుంది కనబడుటలేదని ప్రశ్నించారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పి ఎరువులు దొరకగా రైతులు అరిగోస పడుతుంటే కనబడడం లేదా అని ఇదేనా రైతులను బాగు చేసే పద్ధతి అని ఎద్దేవా చేశారు. వ్యవసాయం చేసుకునే రైతులకు యూరియా కావాలంటే మొబైల్ ఫోన్లలో యాప్ లో బుక్ చేసుకుని యూరియా తీసుకోవాలని అనడం సబబు కాదని అన్నారు అన్నదాతలు ఎక్కువగా చదువుకోలేని పరిస్థితి ఉంది అని అలాంటివారు ఫోన్లలో యాప్ ఎలా వాడుతారు అని ప్రశ్నించారు.ప్రభుత్వం రైతుల కోసం సరిపడా యూరియా ఉంది ఆందోళన చెందవద్దు అని అంటూ ఉంటే మరి యూరియా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు మహిళా రైతులు బారులుగా ఎలా నిలబడి ఉంటున్నారో ఎందుకు ఉంటున్నారో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

యాసంగి పంట సమీపిస్తుండగా రైతులు సేద్యానికి సిద్ధమవుతుండగా యూరియా దొరకకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణమే రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాను.

వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామం నుండి రాజేశ్వరరావు పల్లె వరకు గతంలో 90 లక్షలకు మంజూరైన రోడ్డును రి కాల్ చేసి మళ్లీ దాన్ని అదనంగా రీ ఎస్టిమేషన్ చేయించి పెద్దగా చేయిస్తామని చెప్పగా ఇంతవరకు పనులలో ఎలాంటి పురోగతి లేదని అన్నారు ఎన్నికల్లో మంత్రి గారు రోడ్డును వెంటనే బాగు చేస్తానని హామీ ఇచ్చి ఎన్నికలు అయిపోయి దాదాపు రెండేళ్లు గడుస్తున్న ఇంతవరకు పనులు మొదలు కాలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు వెంటనే రోడ్డు పనులను పూర్తి చేసి రాజేశ్వరరావు పల్లికి బస్సు సౌకర్యం కల్పించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రభుత్వాని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి,గూడూరు ప్రశాంత్ వార్డ్ సభ్యులు చెక్క రాజేందర్ మూల గుండ్ల దేవేందర్ సనుగోజు హరిబాబు వైకుంఠం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగేపల్లి సి బ్లాక్ సమస్యలపై RG-3 పీఓ రాజశేఖర్‌కు వినతి

- **పిచ్చి మొక్కలు, ముండ్లపోదల తొలగింపుపై హామీ**

**మంథని, డిసెంబర్ 30: (డిడి 9 వార్త);**

RG3 ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ రాజశేఖర్ ను నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య-సుధాకర్ యాదవ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీఓ గారిని శాలువాతో సన్మానించారు.

గ్రామంలోని నాగేపల్లి సి బ్లాక్ పరిధిలో ఉన్న పలు సమస్యలను పీఓ గారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా సి బ్లాక్‌లో విస్తరించిన ముండ్లపోదలు, బ్యాక్ వాటర్ స్మశాన వాటిక సమీపంలో ఉన్న పిచ్చి మొక్కల కారణంగా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. వాటిని తక్షణమే తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ విషయంపై పీఓ రాజశేఖర్ సానుకూలంగా స్పందించి, నాగేపల్లి సి బ్లాక్‌లో ఉన్న అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండవేన ప్రభాకర్ యాదవ్, గద్దల శంకర్, కాటా అనిల్, నక్క హర్షవర్ధన్, పోలు రమేష్, కన్నూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్టిఎఫ్ కార్యవర్గం ఎన్నిక...

**మంథని, డిసెంబర్ 30(డిడి 9 వార్త);**



తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) మంథని నూతన కార్యవర్గాన్ని సోమవారం ఆ సంఘం నేతలు ఎన్నుకొన్నారు. మండల అధ్యక్షుడిగా మంథని ప్రభుత్వ పాఠశాల సాంఘిక శాస్త్ర అధ్యాపకుడు పొట్ట నరసింహా రాజు ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా పి. దేవేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నరసింహ రాజు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల సంతోష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలు వారి హక్కుల సాధన పోరాటంలో తమ కార్యవర్గం ముందుంటుందని రాజు ఆశాభావం వ్యక్తం చేశారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దోమ తెరలు పంపిణీ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు లయన్స్ క్లబ్ ఎల్. సి వివేకానందపురం క్లబ్ ల ఆధ్వర్యంలో ములుగు మండలంలోని దేవగిరి పట్నం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలోని నిరుపేద కుటుంబాలకు దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ములుగు లయన్స్ క్లబ్ వారు తమ కాలనీలో ఇంతకుముందు కూడా చలి దుప్పట్లు, చెద్దర్లు వంట సామాగ్రిని అందించారు. ములుగు లయన్స్ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ఎక్కంటి నరసింహారెడ్డి ములుగు లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ చుంచు రమేష్, పి జడ్ సి సానికొమ్ము రవీందర్ రెడ్డి, ఫాస్ట్ ప్రెసిడెంట్ మేరుగు రమేష్, లయన్ సోమ నరసయ్య కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దారు, ఎంపీడీఓ,ఎస్సైలను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ కరుణ

**బోనకల్,డిసెంబర్ 30,(డీడీ9 వార్త):**


మండల పరిధిలోని గోవిందాపురం(ఏ) గ్రామ సర్పంచ్ ఇస్రం కరుణ తన పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మంగళవారం గ్రామస్తులతో కలిసి పలువురు మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు, ముందుగా ఎస్సై పొదిలి వెంకన్న ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు, అనంతరం మండల తాసిల్దార్ మద్దెల రమాదేవిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు, అనంతరం ఎంపీడీవో రూరావత్ రమాదేవిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు,ఈ సందర్భంగా అధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలియజేసి ప్రజలకు సుపరిపాలన అందించాలని తెలియజేశారు,గ్రామ సమస్యల పరిష్కరించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలియజేశారు, ఈ సందర్భంగా అధికారులకు సర్పంచ్ కరుణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు,ఆమె వెంట ఉప సర్పంచ్ వడ్డెబోయిన ఉపేంద్ర,మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు,మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు,గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భాగం పాపారావు,ఎన్నారై భాగం రాకేష్,గ్రామ పెద్దలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.




# మంథని డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా జంజర్ల శంకర్

**మంథని, డిసెంబర్ 30: (డిడి 9 వార్త);**

మంథని డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా జంజర్ల శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మంథని డివిజన్ ఎలాక్ట్రానిక్ మీడియా 12 మంది సభ్యులతో నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షులుగా జంజర్ల శంకర్, ఉపాధ్యాక్షులుగా యండి ఖాన్, ప్రధాన కార్యదర్శిగా మాచిడి కిరణ్ గౌడ్, కార్యదర్శిగా బండ లక్ష్మీ నారాయణ, కోశాధికారిగా మాచిడి రాజేంద్ర ప్రసాద్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా మూగ శ్రీకాంత్ తో పాటు కార్యవర్గ సభ్యులుగా యం. శివ ప్రసాద్, చిట్లిమెల్ల. సంతోష్, రావికంటి. సతీష్ కూమార్ ఎన్నికయ్యారు. అదేవిధంగా గౌరవ



అధ్యక్షులుగా మేడగోని గోపాల్ గౌడ్, గౌరవ సలహాదారలుగా పినగాని శ్రావణ్ కుమార్, మేడగోని సత్యనారాయణ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు జర్నలిస్ట్ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. మంథని డివిజన్లో మీడియా ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం హామీ ఇచ్చారు.



# యూరియా కొరత సృష్టిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు

- **జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 30:**


బయ్యారం మండలంలో ఈ సంవత్సరం యాసంగి సీజన్లో సాగు చేసే రైతుల పంటలకు ఎరువులు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం బయ్యారం మండల కేంద్రంలోని ఆగ్రో ఫెర్టిలైజరు సెంటర్, సొసైటీ,కొత్తపేటలోని రైతు వేదికలో ఎరువుల యూరియా నిల్వలను తనిఖీ చేసి పరిశీలించారు. యూరియా స్టాక్ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఏటువంటి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తుగా రైతులు ఏఏ పంటలు వేశారు,వాటికి కావాల్సిన ఎరువుల వివరాలు ముందుగానే గ్రహించి వారికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి కాంటాలు నిర్వహించిన బస్తాలను నిలువ ఉంచకుండా వెంటనే మిల్లులకు తరలించాలని కొనుగోలు నిర్వహకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు,మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్ రావు,మండల తాహశీల్దార్ నాగరాజు,ఏఈవోలు ఫయాజ్,నాగరాజు,సొసైటీ సీఈఓ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకల పేరుతో అరాచకాలకు చెక్

- **డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**
- **డీజేలు, అధిక శబ్దాలకు నో ఛాన్స్**
- **నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవు..**
- **మైనర్ డ్రైవింగ్‌కు బ్రేక్ వాహనాలు ఇచ్చిన వారిపైనా కేసులు..**
- **జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సూచన**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, డిసెంబర్ 30, డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా, భద్రతతో నిర్వహించుకునేలా ప్రజలు



సహకరించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. న్యూ ఇయర్ వేడుకల పేరుతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలను అమలు చేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వహించే ఏ కార్యక్రమమైనా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్‌లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే కేసులతో పాటు జైలు శిక్షలు విధించబడతాయని తెలిపారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులు, సంరక్షకులపై కేసులు నమోదు చేయడంతో పాటు, ఏదైనా ప్రమాదం జరిగితే వారి పైనే చట్టపరమైన బాధ్యత ఉంటుందని స్పష్టం చేశారు. బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, సైలెన్సర్‌లు తొలగించి శబ్ద కాలుష్యం కలిగించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, మైనర్లకు మద్యం విక్రయించినా చట్టప్రకారం కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. అదేవిధంగా న్యూ ఇయర్ శుభాకాంక్షల పేరుతో సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త మోసాలకు పాల్పడుతున్నారని, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్‌లు, లింకులు ఓపెన్ చేయొద్దని ప్రజలను ఎస్పీ అప్రమత్తం చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించినా, మహిళలను వేధించినా, అసభ్యంగా ప్రవర్తించినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై వెంటనే చర్యలు తీసుకునేందుకు డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా 2026 సంవత్సరం ప్రజలందరికీ శుభప్రదంగా ఉండాలని కోరుకుంటూ జిల్లా ప్రజలందరికీ ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## మిస్ టీన్ ఇండియా విజేత ప్రీతి యాదవ్‌కు

# బిఆర్ఎస్ పార్టీ ఘన సన్మానం

- **భద్రాచలం ఖ్యాతిని చాటిన 'తెలంగాణ బిడ్డ'.. బిఆర్ఎస్ నాయకుల ప్రశంసలు**

**భద్రాచలం, డిసెంబర్ 30 డిడి9 వార్త**

రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఇటీవల నిర్వహించిన 'ఫరెవర్ స్టార్ ఇండియా సీజన్ 5' పోటీల్లో మిస్ టీన్ ఇండియా 2025 విజేతగా నిలిచిన భద్రాచలం గడ్డపై పుట్టిన ప్రీతి యాదవ్‌ను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.



మంగళవారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో ఆమెను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్రంతో పాటు భద్రాచలం పేరును దేశవ్యాప్తంగా చాటిన ప్రీతి యాదవ్ అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, త్వరలోనే 'మిస్ ఇండియా' కిరీటాన్ని కైవసం చేసుకుని మన ప్రాంత ఖ్యాతిని అంబరానికి చేర్చాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, కోటగిరి ప్రబోధ్ కుమార్, దానేశ్వరరావు, రేపాక పూర్ణచంద్రరావు, అకోజు సునీల్, అయినవోలు రామకృష్ణ, అజీమ్, కావూరి గోపి, మోహన్ రావు, కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, తెల్లం రాణి పాల్గొన్నారు.

# యూరియా ఎరువులకు ఎలాంటి కొరత లేదు..

- **యాసంగి సాగుకు అవసరమైన ఎరువులు సరఫరా**
- **కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, డిసెంబర్ 30 (డిడి9 వార్త)**

జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో యాసంగి పంటల సాగును దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో యూరియా సరఫరా చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు.




ప్రస్తుత యాసంగి కాలంలో జిల్లాలో మొక్కజొన్న, వరి ప్రధాన పంటలుగా సాగు అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో మొక్కజొన్న పంట 38,500 ఎకరాల్లో, వరి పంట 8,750 ఎకరాల్లో సాగు అయిందని వెల్లడించారు. వరి నాట్లు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, ఈ విస్తీర్ణం రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ విస్తీర్ణానికి అనుగుణంగా జిల్లాలో యూరియా అవసరాన్ని అంచనా వేసి సరఫరా చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాకు మొత్తం 38,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవగా, అందులో 8,750 మెట్రిక్ టన్నులు ఇప్పటికే సరఫరా అయ్యాయని తలిపారు. ప్రస్తుతం జిల్లాలోని గోదాముల్లో 1,35,800 బస్తాల యూరియా నిల్వలు ఉన్నాయని, అదనంగా 1,51,200 బస్తాల యూరియా త్వరలో జిల్లాకు చేరుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కావున రైతులు ఎవరూ యూరియా కొరతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమున్న చోట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (PACS) ద్వారా రైతులకు నిరంతరంగా యూరియా సరఫరా చేయనున్నట్లు తెలిపారు.

రైతులు అవసరానికి మించి యూరియా ముందుగానే కొనుగోలు చేసి నిల్వ చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇలా చేయడం వలన ఇతర రైతుల్లో అనవసర ఆందోళన ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన ఎరువుల సరఫరా నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ కష్టం చేశారు. యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఖనిలో మాథ్స్ లెక్చరర్ కిరణ్ కుమార్ కన్నుమూత

- మాథ్స్‌లో మేటి ఉపాధ్యాయుడు ఇకలేరు
- సహచరులు, విద్యార్థుల కన్నీటి వీడ్కోలు

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 30 (డిడి9 వార్త):** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో గత 15 సంవత్సరాలుగా మాథ్స్ లెక్చరర్‌గా సేవలందిస్తూ విద్యార్థుల అపార ఆదరణ పొందిన పి. కిరణ్ కుమార్ అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ప్రస్తుతం ఆయన కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

సౌమ్యుడు, మృదుస్వభావి అయిన కిరణ్ కుమార్ మాథ్స్ బోధనలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందారు. గత 15 సంవత్సరాలుగా అనేక మంది విద్యార్థులకు మాథ్స్‌ను సులభంగా అర్థమయ్యే విధంగా బోధిస్తూ, ఎలాంటి రిమార్కులు లేకుండా విద్యార్థుల అభిమానాన్ని చూరగొన్నారు.

ఆయన అకాల మరణం పట్ల గోదావరిఖనిలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల మేనేజ్‌మెంట్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. వారి కుటుంబం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కిరణ్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని సంతాప సూచకంగా ఒక రోజు కళాశాలకు సెలవు ప్రకటించారు. అలాగే లెక్చరర్ల సంఘం తరఫున ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నాగండ్ల రవికుమార్ మాట్లాడుతూ... “ఒక మంచి లెక్చరర్‌ను కోల్పోవడం మా సంస్థకు తీరని లోటు. కిరణ్ కుమార్ సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి” అని అన్నారు.




# విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందించాలి

**మహాదేవపూర్ డిసెంబర్ 30 ( డిడి 9 వార్త )** విద్యార్థుల్లో బయాలజీ టీచర్లు శాస్త్రీయ వైఖరులు పెంపొందించాలని మహ దేవ్ పూర్ ఎం ఈ ఓ ప్రకాష్ బాబు బాలుర స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్ అన్నారు. బయాలజీ టీచర్ల ఒక రోజు శిక్షణ కార్యక్రమం మహదేవు పూర్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగింది శిక్షణ కార్యక్రమము లో వారు మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని బయాలజీ టీచర్లు అంకిత భావం తో పనిచేసి విద్యా ప్రమాణాలు పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్స్ సతీష్, శ్రీనివాస్ పలు విషయాల మీద అవగాహన కల్పించారు. పాఠశాల వారిగా బేస్ లైన్ మిడ్ లైన్ ప్రగతి మీద చర్చించారు.అనంతరం కిషన్ నాయక్ మాదిరి పాఠ్యాంశం బోధించారు మహదేవ్ పూర్ లోని టస్సర్ కాలనీ లో గల టస్సార్ చిన్న తరహా పరిశ్రమ కేంద్రాన్ని సందర్శించి చీరల తయారీ గూర్చి తెలుసుకున్నారు. బయాలజీ టీచర్లు బొమ్మన తిరుపతి రెడ్డి, కామిడి సతీష్ రెడ్డి, కుసుమ వెంకటేశ్వర్లు,రవీందర్,ధార వెంకటేశ్వర్లు,దయానంద స్వామి,భాస్కర్,వసుధ ప్రియ, కొమ్మ జ్యోతి,మేరీ బాయి, సువర్ణ,సంధ్య, శ్రీనివాస్,గోపి నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు



# వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శనం చేసుకున్న అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దంపతులు

**అశ్వారావుపేట :(డిడి 9 వార్త)** భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు తన ధర్మపత్ని సమేతంగా వైకుంఠ ఏకాదశి పవిత్ర సందర్భంగా తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం చేసుకున్నారు. హిందువులకు అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజున శ్రీవారి దర్శనం కలగడం అదృష్టంగా భావిస్తూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని సేవించారు. ఈ సందర్భంగా వైకుంఠ ద్వారం ద్వారా దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే దంపతులు, అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి, రైతులు, యువత, మహిళలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించారు. అలాగే అశ్వారావుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే శక్తిని ప్రసాదించాలని శ్రీవారిని కోరుకున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని భక్తి పరవశులయ్యారు. అనంతరం ఆలయ అధికారులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దంపతులు తిరుమలలో దర్శనం చేసుకున్న విషయం తెలుసుకున్న నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆశీస్సులతో మరింత ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ఉన్నామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.



# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఐటీడీఏ పీఓ దంపతులు

**భద్రాచలం, డిసెంబర్ 30 (డిడి9 వార్త)** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. మీ రాహుల్, ఆయన సతీమణి మనీషా రాహుల్ మంగళవారం రాత్రి దర్శించుకున్నారు.

ఆలయానికి చేరుకున్న పీఓ దంపతులకు అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా వారు బలిపీఠాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గర్భాలయంలోని మూలవరులకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

రామయ్య దర్శనం అనంతరం పీఓ దంపతులు లక్ష్మీ తాయారు అమ్మవారిని, ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు వారికి స్వామివారి విశిష్టతను వివరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ కార్మికుల హక్కులపై మోసం – సిఐటియు తీవ్ర విమర్శ

- లాభాల వాటా, దీపావళి బోనస్ చెల్లింపులపై ఇప్పటికీ సర్క్యులర్లు లేవని ఆరోపణ






**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 30 (డిడి9 వార్త):** మాట్లాడి ఒప్పించామని చెబుతున్న అంశాలపై ఇప్పటివరకు ఒక్క సర్క్యులర్ కూడా విడుదల కాలేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) తీవ్రంగా విమర్శించింది. రిటైర్డ్ కార్మికులకు రావాల్సిన లాభాల వాటా, దీపావళి బోనస్ చెల్లింపులు, మెడికల్ బోర్డు కొనసాగింపు, మస్టర్ల సమస్యలు, ఓడి మస్టర్ తదితర అంశాలపై యాజమాన్యం ఒప్పుకుందని ప్రకటించి కూడా సర్క్యులర్లు ఇప్పించలేకపోవడం కార్మికులను మోసం చేయడమేనని ఆర్జీవన్ అధ్యక్షుడు ఆరెపల్లి రాజమౌళి, కార్యదర్శి మెండె శ్రీనివాస్ ఆరోపించారు. వెంటనే అన్ని అంశాలపై సర్క్యులర్లు జారీ చేసి, రిటైర్డ్ కార్మికులకు బకాయిలు చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది.

# న్యూ ఇయర్ నైట్ లో ప్రమాదాల పరంపర

- ఒక్క రాత్రి కోసం జీవితాల పణం..
- డీజే శబ్దంలో మసకబారుతున్న కన్నీళ్లు..
- డ్రంక్ అండ్ డ్రైవ్ మృత్యుఘంటిక
- సెల్ఫీల మోజులో కుటుంబాల శోకం..
- తల్లిదండ్రుల ప్రార్థనల రాత్రి..

**మణుగూరు, డిసెంబర్ 30, డిడి9 వార్త** డిసెంబర్ 31 రాత్రి అంటే యువతకు సంబరం. తల్లిదండ్రులకు మాత్రం అదే రాత్రి గుండెల్లో గుబులు. నూతన సంవత్సరానికి అడుగుపెడుతున్న ఆనందం, కొంత మందికి అదే రాత్రి చివరి అడుగుగా మారుతోంది. డీజే శబ్దాలు పెరిగే కొద్దీ ఆసుపత్రుల్లో సైరన్ శబ్దాలు కూడా పెరుగుతున్నాయి. స్నేహితుల మధ్య హీరోలా కనిపించాలనే పోటీ, రోడ్డుపై ప్రాణాలకు శత్రువులుగా మారుతోంది. మద్యం మత్తులో వాహనం నడిపే ఒక్క నిర్ణయం, ఒక్క కుటుంబాన్ని జీవితాంతం ఏడిపించే శాపంగా మారుతోంది. “ఒక్క నైట్ మాత్రమే” అనే నిర్లక్ష్యం, చితి మంటల దగ్గరికి తీసుకెళ్తోంది. రాత్రి 11:55 కి స్టేటస్ అప్డేట్. రాత్రి 12:10 కి సైరన్ అరుపు. రాత్రి 12:30 కి హాస్పిటల్ బెడ్. తెల్లవారితే శ్మశానం. ఇది గతంలో జరిగిన యదార్థ ఘటనలు. సెల్ఫీ కోసం తీసుకున్న స్టెప్, జీవితానికి స్టాప్ సైన్‌గా మారుతోంది. హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా, లైఫ్ ఇన్సూరెన్స్ కూడా లేకుండా రోడ్డు మీదికి అడుగు పెడుతున్న నిర్లక్ష్యం. తల్లిదండ్రులు ఫోన్ రింగ్ అవ్వకుండా ప్రార్థించే ఏకైక రాత్రి ఇదే. వారి దేవుడు ఆ రాత్రి గడియారమే. పోలీసుల హెచ్చరికలు, కేసుల భయం కాదు. రేపటి కన్నీళ్లకు ముందస్తు అలారం. డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల మోజు, కొత్త సంవత్సరానికి విష స్వాగతం పలుకుతోంది. బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, స్నేహితుల చప్పట్లలో మృత్యువుతో పందెం కాస్తున్న దృశ్యాలు ప్రతి సంవత్సరం మన రోడ్లపై పునరావృతమవు తున్నాయి. ఒక్క రాత్రి కోసం కాదు ఇది, ఒక్క కుటుంబం కోసం కాదు ఇది, సమాజం మొత్తాన్ని హెచ్చరిస్తున్న నిశ్శబ్ద అరుపు ఇది. నిజమైన న్యూ ఇయర్ అనేది రాత్రి 12కి కేకలు వేయడంలో కాదు, తెల్లవారితే ఇంట్లో నవ్వులు చూడడంలో ఉంది. మీరు ఇంటికి సురక్షితంగా చేరితేనే ఈ దేశానికి నిజమైన హ్యాపీ న్యూ ఇయర్...





# మీ భద్రత – ప్రయాణికుల భద్రత మన అందరి బాధ్యత

- **ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 30 (డిడి9 వార్త):**

గోదావరిఖని-I టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనం నడపకూడదని, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. బాధ్యతాయుత డ్రైవింగ్‌తోనే ప్రమాదాలను నివారించవచ్చని సీఐ అన్నారు.

# వాడబలిజల ఐక్యమత్యమే మహా బలం..

**డిసెంబర్ 30 డిడి 9 వార్త వెంకటా-పురం.**

మహారాష్ట్ర రాష్ట్రం,గచ్చిరోలి జిల్లా,సిరవంచ మండలంలో ఈరోజు జరిగినటువంటి భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర వాడబలిజ కమిటీ, జిల్లా కమిటీ,మండల కమిటీ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ వాడబలిజ అధ్యక్షులు మాట్లాడుతూ,ముందుగా తెలంగాణ రాష్ట్రం నుండి మమ్మల్ని అందరినీ భారీ బహిరంగ సభకు ఆహ్వానించడం పట్ల ఆనందంగా ఉందన్నారు.మహారాష్ట్ర వాడబలిజ సంఘం రాష్ట్ర కమిటీ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ.. మనమంతా ఐక్యతగా ఉండాలని,ఈ ప్రాంతానికి మంచి పేరు ఉందని,సిరివంచతో మాతెలంగాణ రాష్ట్రానికి కూడా ఎంతో అనుబంధం ఉన్నదన్నారు. బ్రిటిష్ కాలం నుండి కూడ సిరివంచ తాలుకాగా మా భద్రాచలం నుండి ఈప్రాంతమంతా కూడ సిరివంచ తాలుకలో ఉందని మాపెద్దలు చెప్తూ ఉండేవారు.సిరువంచకు,తెలంగాణకు,మహా రాష్ట్ర అలాగే మూడు రాష్ట్రాల్లో ఉన్నటువంటి వాడబలిజలంతా కలిసికట్టుగా ఉంటే గొప్ప బలం ఉంటుందని,విడిపోతే బలహీన పడతామని,కష్ట సమయాల్లో ధైర్యాన్నిస్తుందని,మనమంతా కలిసికట్టుగా ఉంటే విజయానికి మార్గం చూపుతుందన్నారు.సభా ప్రాంగణంలో చిన్నారులు నృత్యాలతో అలరించారని,ఎటువంటి సమస్య వచ్చినా తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం తరఫున ముందుంటామని తెలిపారు.వాడ బలిజల ఐక్యత వర్ధిల్లాలి, జై వాడబలిజ జై జై వాడబలిజ అంటూ నినాదాలతో సభ ప్రాంగణమంతా హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్,అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు గార ఆనంద్, వ్యవస్థాపకులు జనార్జన్ సీనియర్ నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్,అల్లిసూరిబాబు,కొప్పుల రఘుపతిరావు, ములుగుజిల్లా ఉపాధ్యక్షులు గార తిరుపతి, మండల అధ్యక్షులు గార నాగార్జునరావు,వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్ మండల అధికారి ప్రతినిధి బొల్లె నారాయణ, కోశాధికారి పానేం సురేష్,గౌరారపు రాంప్రసాద్,గార సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.




# వృత్తి నైపుణ్యంతోనే పదోన్నతి..

- **జెఎంఈటీ అంతర్గత అభ్యర్థులకు అర్హత పరీక్షలు నిర్వహించిన సింగరేణి యాజమాన్యం..**
- **సర్టిఫికెట్లతో ఉద్యోగోన్నతి సులభతరం..**
- **ఎస్ ఓ టు జీఎం శ్రీనివాస్ చారి**

**మణుగూరు డిసెంబర్ 30 (డిడి9 వార్త)**

వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవడం ద్వారా పదోన్నతులు సాధించుకోవచ్చని, తద్వారా ఉద్యోగోన్నతి సులభతరం అవుతుందని మణుగూరు ఏరియా ఎస్‌ఓ టు జీఎం బి. శ్రీనివాసచారి అన్నారు. మంగళవారం మణుగూరు ఏరియా ఎంవీటీసీలో నిర్వహించిన మేనేజ్మెంట్ ట్రైనీ (మైనింగ్) జెఎంఈటీ అంతర్గత అభ్యర్థుల అర్హత పరీక్షల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి డీజీఎం (పర్సనల్) శ్రీ సలగల రమేష్ గారు నిర్వాహకులు, పరిశీలకులుగా పాల్గొన్నారు. పేస్-2 వ్రాత పరీక్షలు, మౌఖిక పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అర్హతపరీక్షలలో ఉత్తీర్ణులైన మేనేజ్మెంట్ ట్రైనీ అభ్యర్థులకు అండర్ మేనేజర్ అర్హత ధ్రువీకరణ పత్రం, జెఎంఈటీ అభ్యర్థులకు ఓవర్‌మెన్, మైనింగ్ సర్దార్ సర్టిఫికెట్లు పొందేందుకు అర్హత ఉంటుందని తెలిపారు. ఈ సర్టిఫికెట్లు భవిష్యత్తులో ఉద్యోగోన్నతిలో ఎంతగానో ఉపయోగపడతాయని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని పదోన్నతులు సాధించుకోవాలని అధికారులు ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో డీజియం (పర్సనల్) ఎస్ రమేష్ , ఎంవిటిసి మేనేజర్ నాగేశ్వర రావు పాల్గొన్నారు.



## మేడారం జాతర పనుల పరిశీలన...

# మంత్రి సీతక్కకు మన్య సీమ పరిరక్షణ సమితి కృతజ్ఞతలు

**మంగపేట డిసెంబర్ 30డీడీ 9 వార్త**

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని ఆసియా ఖండంలోనే అతి పెద్ద ఆదివాసీ జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క-సారలమ్మల మహాజాతర ఏర్పాట్లను మన్య సీమ పరిరక్షణ సమితి – డోలు దెబ్బ నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈసం యాదయ్య మాట్లాడుతూ...మేడారం వన దేవతల మహాజాతరకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపి వందలాది కోట్ల రూపాయలు కేటాయించినందుకు మా ఆదివాసి ఆడబిడ్డ, మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



వెయ్యేళ్లైనా చెరిగిపోని పాలరాయితో ఆలయ నిర్మాణం చేపడుతుండటం అభినందనీయమన్నారు. అలాగే ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు ప్రతిబింబించేలా 3 గొట్టు నుంచి 7 గొట్టు వరకు ఆదివాసీ దేవరలు, దేవర బొమ్మలు, పడగలు, డాలు, గుడ్డలు, కోయ మూలాలు, కోయల లిపి, ఆదివాసీ జీవన విధానం, జీవన శైలి స్పష్టంగా కనిపించేలా మేడారం వనదేవతల ప్రాంగణాన్ని తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు.

సమ్మక్క-సారలమ్మల జాతర పరిశోధన బృందం ఆధ్వర్యంలో ఆదివాసీ కోయల మూలాలను లిఖిత రూపంలో భద్రపరిచినందుకు యువ నాయకుడు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య, ఉపాధ్యక్షుడు ఈసం యాదయ్యతో పాటు జిల్లా నాయకులు తోలేం నరసింహారావు, తోలేం సుధాకర్, ఆక తిరుమల రావు, గొప్ప చంద్రకాంత్, చాద హరిబాబు, మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, పూనెం రాములు, జబ్బ నరేష్, చీమల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పై అసత్యపు ఆరోపణలు మానుకోండి

**డిడి9వార్త / రామగుండం డిసెంబర్ 31:**

సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల రద్దుకై 2021లో సింగరేణి యాజమాన్యంతో ఒప్పందం చేసుకుంది సిపిఐ అనుబంధ కార్మిక సంఘం ఏఐటీయూసీ కాదా ఈరోజు తెలంగాణ శాసనసభలో సిపిఐ శాసనసభ పక్ష నాయకులు కూనమనేని సాంబశివరావు తెలుగుదేశం పార్టీ సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు రద్దు చేసిందని మాట్లాడారు. దీనిని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ టిఎన్ టి యు సి, తీవ్రంగా ఖండిస్తుంది. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు రద్దు చేస్తే అప్పుడున్న సింగరేణి యజమాన్యంతో డిపెండెంట్ ఉద్యోగాల రద్దు విషయంలో మీ అనుబంధ కార్మిక సంఘం ఏఐటియుసి అగ్రిమెంట్స్ పై ఫుల్ అండ్ ఫైనల్ సెటిల్మెంట్స్ 2022లో ఆ ఫైల్ పై మీ యూనియన్ నాయకులు ఎందుకు సంతకం చేసారని ప్రశ్నించారు. ఈరోజు డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో తెలుగుదేశం పార్టీ ని దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేయడం కూనమనేని సాంబశివరావు కి తగదు. ఇండిపెండెంట్ ఉద్యోగాల పరిరక్షణ కోసం వారి పార్టీ గాని వారి ఏఐటీయూసీ, సంఘం గాని కార్మికుల పక్షాన చేసింది శూన్యమే. తెలుగుదేశం పార్టీ సింగరేణిని బిఐఎఫ్ఆర్ లోకి పోకుండా రక్షించి పరుగు పందెం ద్వారా 40 వేల మందికి సింగరేణిలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వచ్చిన లాభాలలో 10శాతం వాటా ఇచ్చింది అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దే అలాగే ఇప్పుడు ముందున్న తక్షణ సమస్యలు పక్కదారి పట్టించడం కోసం శాసనసభలు ఇలాంటి ఆరోపణలు మానుకో నీ సింగరేణి పరిరక్షించుకొనుటకై నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై మారు పేర్లు కార్మికుల పిల్లలను ఉద్యోగాల్లో చేర్పించుటకు సొంత ఇంటి పథకం నూతన బొగ్గు గనులు పెండింగ్ సమస్యలపై దృష్టి సారించాలని ఎన్ సిబీఎన్ గారిపై టిడిపి పార్టీ పై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు టి మణిరామ్ సింగ్ సింగ్, కే నిమ్మకాయలు ఏడుకొండలు సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు కార్పొరేషన్ అధ్యక్షుడు, కొండి శ్రీనివాస్ రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి, బెక్కం వీరేందర్ టిఎన్ఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి, సుందిళ్ల స్వామి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కామెర రాజబాబు. తెలుగుదేశం పార్టీ ఎస్ఎస్ఎల్ మాజీ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.



# గుర్తుకొస్తున్నాయి.. గ్రీటింగ్ కార్డుల రోజులు

నూతన సంవత్సరం అంటే ఒకప్పుడు చేతిరాత గ్రీటింగ్ కార్డులే మొదటి గుర్తు. స్నేహితులకు సరైన కార్డు కోసం పట్టణం మొత్తం తిరిగిన రోజులు ఇప్పటికీ గుండెల్లో మెదులుతున్నాయి. ఒక్క కార్డు వెనుక దాగిన ప్రేమ, అనుబంధం ఇప్పుడు మొబైల్ స్క్రీన్‌ల్లో కనుమరుగవుతోంది. వాట్సాప్ స్టేటస్‌లు, ఫార్వార్డ్ మెసేజ్‌లే శుభాకాంక్షలుగా మారాయి. మనుషుల స్పర్శ లేకుండా శుభాకాంక్షలు యాంత్రికంగా మారుతున్నాయి. ఒకప్పుడు కార్డు ఇవ్వడమే ఒక పండుగగా ఉండేది. ఇప్పుడది కేవలం "సీన్" చేసిన నోటిఫికేషన్‌గా మిగిలిపోతోంది. కార్డుల మధ్య దాచుకున్న జ్ఞాపకాలు నిశ్శబ్దంగా నిద్రపోతున్నాయి. స్నేహితుల చిరునవ్వులు ఇప్పుడు ఫోన్ స్క్రీన్ వెనుక దాగిపోయాయి. ఈ న్యూ ఇయర్ మనం మళ్లీ మనసుతో శుభాకాంక్షలు చెప్పాల్సిన సమయం వచ్చింది.



- **చేతిరాత శుభాకాంక్షలలో దాగిన అనుబంధాలు**
- **వాట్సాప్ స్టేటస్‌ల్లో మసకబారిన మనుషుల స్పర్శ**
- **ఒక్క కార్డు వెనుక వేల జ్ఞాపకాలు..**
- **ఫోన్ స్క్రీన్‌ల్లో చిక్కుకున్న స్నేహం..**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిడి9 వార్త**

గుర్తుకొస్తున్నాయి..ఒక్కసారి క్యాలెండర్ మారితే, ముందుగా గుర్తొచ్చేవి మొబైల్ కాదు, పుస్తకాల్లో దాచుకున్న గ్రీటింగ్ కార్డులే. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడానికి

ఒక్క కార్డు కోసం పట్టణం మొత్తం తిరిగిన రోజులు గుర్తున్నాయా! స్నేహితుడికి సరైన కార్డు దొరకాలనే తపన, అదే ఒక పండగగా ఉండేది.

ఆ కార్డు తెరిచినపుడు మనం రాసిన రెండు లైన్లు కాదు, మన హృదయం తెరిచినట్టుండేది. అక్షరాల్లో మన ప్రేమ కనిపించేది. ఒక్క కార్డు వెనుక

"నీకు ఎప్పుడూ మంచి జరగాలి" అనే ప్రార్థన ఉండేది. ఇప్పటి "హ్యాపీ న్యూ ఇయర్" కాపీ, పేస్ట్ మెసేజ్‌గా మారిపోయింది. ముందు నూతన సంవత్సరం రాకముందే "నాకొక కార్డు ఇవ్వవా?" అని అడిగే స్నేహితులు ఉండేవారు. ఇప్పుడు రాత్రి 12కి స్టేటస్ చూసి "వాళ్లు ఉన్నారు" అని గుర్తు పెట్టు కుంటున్నాం. ఆ కార్డుల మధ్య

స్నేహం ఉండేది, స్పర్శ ఉండేది,

స్వచ్ఛమైన మనసు ఉండేది. ఇప్పటి శుభాకాంక్షల్లో సిగ్నల్ ఉంది, వైఫై ఉంది, కానీ మనసు లేదు. ఆ కార్డులు ఇప్పుడు పుస్తకాల మధ్య

నిశ్శబ్దంగా నిద్రపోతున్నాయి.

వాటిని చూస్తే గతం పలకరిస్తుంది.

"ఇంకో ఏడాది కూడా మనం కలిసే ఉంటాం" అని మనం రాసుకున్న మాటలు, ఇప్పుడెందుకో మనల్ని వెతుకుతున్నట్టుగా అనిపిస్తున్నాయి. గుర్తుకొస్తున్నాయి.

ఒక్క కార్డు ఇచ్చినప్పుడు వచ్చిన చిరునవ్వులు. ఆ చిరునవ్వులు ఇప్పుడు మొబైల్ స్క్రీన్‌లో కనపడటం లేదు. ఈ నూతన సంవత్సరం ఒక్క మెసేజ్ కాదు,

ఒక్క కాల్ కాదు, ఒక్క చిన్న కార్డు అయినా మళ్లీ ఎవరికైనా ఇవ్వండి. మీ చేతిరాతలో ఒక "హ్యాపీ న్యూ ఇయర్" రాసి ఇవ్వండి ఆ కార్డు కన్నీళ్లకంటే విలువైన చిరునవ్వులు పుట్టిస్తుంది. ఎందుకంటే, గ్రీటింగ్ కార్డులు కాగితాలు కావు, అవి మన గుండెల్లో దాచుకున్న మనుషులు.







## విద్యార్థులకు దుప్పట్లు, లిజనింగ్ కిట్లు పంపిణీ చేసిన గ్రేస్ సర్వీస్ సొసైటీ..




**మణుగూరు. డిసెంబర్ 30 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు "గ్రేస్ సర్వీస్ సొసైటీ" వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు బ్లాంకెట్లు, లిజనింగ్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు సాయం అందించాలనే లక్ష్యంతో వీటిని అందజేసినట్టు వారు తెలిపారు.ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి అని అన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్ ఈ ఓ స్వర్ణజ్యోతి మాట్లాడుతూ.. గ్రేస్ సర్వీస్ సొసైటీ వారు ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,అధ్యాపకులు విద్యార్థులు మరియు సమితి సింగారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, నాలుగో వార్డు సభ్యులు ఊకె. కృష్ణవేణి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఎమ్. చారి , బొజ్జా. త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**డిడి9వార్త / రామగుండం డిసెంబర్ 31:**

అసెంబ్లీలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ రామగుండం నియోజకవర్గంలో గౌడ కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరడంతో గౌడ కులస్థుల కుల వృత్తికి అవసరమైన తాటి, ఈత వనాలను పెంచేందుకు మూతపడిన మేడిపల్లి ఓసీపీకి చెందిన 50 ఎకరాల భూమిని ఇవ్వాలని కోరడాన్ని హర్షిస్తూ మంగళవారం గోదావరిఖనిలో గౌడ కులస్థులు హర్షం వ్యక్తం చేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ.రామగుండం నియోజకవర్గంలోని గౌడ కులస్థులపై ప్రత్యేక దృష్టి సారించడంపై కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ వెంటే ఉంటామని పేర్కొన్నారు. మేరుగు హన్మంతుగౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, బాలసాని స్వామిగౌడ్, కోట రవిగౌడ్, మంద రమేష్ గౌడ్, గడ్డం రవిగౌడ్, సురేందర్ గౌడ్, మాచిడి మహేందర్ గౌడ్, బండారి రవిగౌడ్, బిందె నాగభూషణం, పొన్నం విజయ్కుమార్ గౌడ్, పొన్నం అంజయ్యగౌడ్, గంగ శ్రీనివాస్ గౌడ్, మూల అశోక్ గౌడ్, తాళ్లపల్లి కృష్ణ, సీహెచ్ శ్రీనివాస్, నేరేళ్ల బాపుగౌడ్, గున్నాల శ్రీధర్, భరత్ గౌడ్, ఆరెల్లి పోషంగౌడ్, గోపగోని మోహన్ గౌడ్, పైడిపెల్లి రాంమూర్తిగౌడ్, ఐరేని చిన్న యాదగిరిగౌడ్, గోపగోని సతీష్ గౌడ్, మూల శ్రీనివాస్ గౌడ్, మునిగాల సంపత్ గౌడ్,జనార్ధన్(లడ్డు), గణగోని భాస్కర్ గౌడ్, సంతోష్ గౌడ్, చినమూల విజయ్ గౌడ్, ఖాజిపల్లి నర్సాగౌడ్,లక్ష్మీనారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## వైరా మండలంలో కోదండ రామాలయాల్లో ముక్కోటిఏకాదశి పర్వదినం వేడుకలు

- **భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం**

**వైరా,డిసెంబర్ 30,డిడి9 వార్త :**

మండలంలోని పులిగొట్ట లక్ష్మీనరసింహస్వామి గొల్లపూడి రామాలయం, గొల్లినపాడు, గరికపాడు, పాలడుగు, తాటిపూడి, వైరా శ్రీ కోదండ రామాలయంలో శ్రీ హరిహరసుత అయ్యప్ప క్షేత్రం దాసాంజనేయ స్వామి దేవాలయం నందు ముక్కోటి ఏకాదశి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు అష్టోత్తర పూజలు ఉదయం నాలుగున్నర గంటలకు ప్రారంభించారు. విశేష పుణ్యప్రద వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కనువిందు చేసింది. వైకుంఠనాథుడు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి పవళించిన రీతిగా శ్రీ శేష పాన్పుపై గరుడ వాహనం కొలువై ఉత్తర ద్వారాన్ని దర్శించుకుని భక్తులు పుణ్య ప్రాప్తి చెందారు. తెల్లవారు జాము నుండి భక్తులు దేవాలయాలకు బారులు తీరారు. అత్యంత పవిత్రమైన పర్వదినంగా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణువు దివ్య కృపతో ఆరోగ్యం శాంతి సుఖ సమృద్ధులు ప్రసాదించాలని భక్తులు మనస్ఫూర్తిగా దర్శించుకున్నారు. వైరా లోని శ్రీ కోదండ రామాలయాన్ని అంగరంగ వైభవంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు .ఆలయ పూజారి సతీష్‌కుమార్ చార్యులు విశిష్టత వివరిస్తూ మార్గశిర శుద్ధ పక్షంలో వచ్చే ఈ ఏకాదశి హరి ఏకాదశి మోక్ష ఏకాదశి సౌఖ్య ఏకాదశని వ్యవహరిస్తారని శ్రీమన్నారాయణకు సూర్యుడి కుడి కన్ను చంద్రుడు ఎడమ కన్ను నేత్రాలు వేరైనా దృష్టి ఒకటేనని సూర్యచంద్రాదులు వేరు





వేరుగా గోచరవుతున్న సమగ్రంగా కాంతి ఒక్కటేనని విరాట స్వరూపుడైన విష్ణు ఎన్నో రూపాల్లో వ్యక్తం అవుతున్న భగవత్ చైతన్యం ఈశ్వర తత్వం ఒకటేనని వివరించారు. అందుకే ఈ ఏకాదశిని భగవదలోకి దినోత్సవం అని మోక్ష ఏకాదశి అని పేర్కొంటారని అన్నారు.ఈ మార్గశిర ఏకాదశి నాడే అర్జునునికి శ్రీకృష్ణుడు కురుక్షేత్రంలో విశ్వరూప సందర్శిన భాగ్యాన్ని కల్పించి గీత బోధ చేశాడని తెలిపారు. అనంతరం భక్తులు దేవాలయాల్లో స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు పాటించాలి

- **హద్దు మీరితే కేసులు నమోదు చేస్తాం**
- **ఎస్సై పొదిలి వెంకన్న**




**బోనకల్,డిసెంబర్ 30,(డీడీ9 వార్త):**
మండల ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్సై పొదిలి వెంకన్న తెలుపుతూ నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కొన్ని సూచనలు చేశారు,డిసెంబర్ 31 న్యూ ఇయర్ మండల వ్యాప్తంగా డీజే లు నిషేధం విధించామన్నారు,నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు,మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని వేగంగా నడుపుతే కేసులు నమోదు చేస్తామని జైలు శిక్ష విధిస్తామన్నారు,ఇల్లు ప్రైవేట్ ఆస్తులపై వీధిదీపాలపై రాళ్లు వేయడం పగలగొట్టడం మహిళలపై ఇబ్బంది పెట్టిన అసభ్యంగా ప్రవర్తించిన చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, బైక్ రేసింగ్ త్రిబుల్ రైడింగ్ నడిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు,న్యూ ఇయర్ వేడుకల్లో నిషేధిక డ్రగ్స్ గంజాయి వంటి మత్తుప్రదార్థాలు విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు,మద్యం దుకాణాలు నిర్ణీత సమయంలో బందు చేయాలని మైనార్లు మద్యం అమ్మ కూడదని సూచించారు,బహిరంగ ప్రదేశాలు ప్రభుత్వ స్థలాల్లో మద్యం విక్రయిస్తే కేసులు చేస్తామని మైనర్ వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఇవన్నీ ఉల్లంగించినట్టుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే 100 నెంబర్కు సమాచారం ఇవ్వాలని తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు, నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

# జిల్లాలో యూరియా నిల్వలు సరిపడినంత ఉన్నాయి

- **యూరియా కొరత లేదు**
- **మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ్ చంద్ర**

**మధిర,డిసెంబర్30,(డీడీ9 వార్త):**
ప్రస్తుతం యాసంగి సీజన్ లో మధుర డివిజన్లో మొక్కజొన్న పంట అధికంగా సుమారు 73000 ఎకరాల్లో పండిస్తున్నారు మరియు 26 వేల ఎకరాల్లో వరి పండిస్తున్నారు. రైతులకు కావాల్సిన యూరియా ఎప్పటికప్పుడు సొసైటీల ద్వారా ప్రైవేట్ డీలర్స్ ద్వారా సరఫరా చేయటం జరుగుతుందన్నారు ,జిల్లాలో యూరియా నిల్వలు సరిపడినంత ఉన్నాయి. ఎప్పటికప్పుడు అవసరాన్ని బట్టి సొసైటీలకు,ప్రైవేటు డీలర్స్ కు జిల్లా జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సరఫరా చేస్తున్నామన్నారు . రైతులు ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతులు సిఫారసు చేసినంత యూరియా మాత్రమే వాడవలెను. అధికంగా యూరియా వాడిన వాడటం వలన ఎన్నో దుష్ప్రయోజనాలు ఉన్నాయి.ముఖ్యంగా భూ కాలుష్యం,వాతావరణ కాలుష్యం పెరిగి అలాగే పంటలకు రోగాలు అధికంగా వచ్చి రైతులకు సాగు ఖర్చు పెరిగే అవకాశం ఉంది కాబట్టి సిఫారసు చేసిన మోతాదు మాత్రమే యూరియాని పంటలకు వాడాలని తెలిపారు



# మరుగుదొడ్లు పనుల్లో ఎంత అవినీతినో...?

- **పట్టించుకోని సంబందిత అధికారులు,,**
- **ఈపనుల్లో కాంట్రాక్టర్ల వద్ద అధి కారులు పర్సంటేజి ఎంతో,,**
- **ఈపనులు జాతరవరకు ఉండేలా?,,**
- **ఇష్టారాజ్యంగా నిర్మిస్తున్న కాంట్రాక్టర్,,**
- **నిధులు దుర్వినియెగం చేయడం మేనా ?**

**ఏటురునాగారం క్రైం డిడి9వార్త డిశంబర్ 30**



మహజాతరను పురస్కరించుకుని పనులుచేస్తున్నారు భక్తుల కోసం నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనుల్లో అవినీతిబాగోతం చోటుచేసుకుంది,శివరాం సాగర్ ,చింతలక్రాస్ చెట్లలో ముందుగా మురుగుదొడ్లను నిర్మించారు ఈపనులకు నీల్లుపోయలేదు క్యూరింగు అసలే లేదు అప్పడె బేషన్లను కాంట్రాక్టర్లు ఏర్పాటుచేయించారు పక్కనె నీటికోసం ఏర్పాటుచేసిన రింగులు పగిలపోయినవి పెట్టారు అధికారులు చూడటం లేదని భావించిన కాంట్రాక్టర్లు దోసిపడేసినట్లుగ పనులుచేసి దులుపుకున్నారు ఎంతనాణ్యతలేకుండా చేశారో అంత అవినీతికి పాల్పడినారనె ఆరోపనలు వస్తున్నాయి, అధికారులు పర్సంటేజి, కాంట్రాక్టర్ల దనార్జన కొట్టొచ్చినట్లు ఈ పనుల్లో అద్దంపట్టినట్లు కనిపిస్తుంది, ఒకొక్క కాంట్రాక్టర్ 2 వేలవంతున ఈమరుగుదొడ్లను నిర్మించినట్లుందని తెలస్తుంది, ఇలాంటి మరుగుదొడ్లను అధికారులు ఎంతమంది కాంట్రాక్టర్లకు పర్సంటేజిలు తీసుకుని పంపకాలు చేశారో అనేది ఈపనులను చూస్తె తెలుస్తుంది జాతరలో నిర్మించిన మరుగుదొడ్ల పనులన్ని ఇదేవిధంగా ఉండవచ్చని సందేహాలు వస్తున్నాయి,

# శ్రీ సమ్మక్క సారలమ్మ కీర్తి ప్రతిష్ఠలు మరింత పెరిగేలా జాతర నిర్వహిస్తాం.!!

- **యుద్ధ ప్రతిపాదికన పనులను పూర్తి చేయాలి.,,**
- **అధికారుల సమన్వయం తో జాతర విజయవంతం**
- **శిశు,పంచాయితీశా మంత్రి సీతక్క., ఊరట్టం- కొండాయి రోడ్డు పరశీలన,**
- **కాల్వపెల్లి- ఊరట్టంరోడ్డు పరశీలన,**
- **పనులునాణ్యతగా చేయలని ఆదేశం,,**

**ఏటూరునాగారం క్రైం డి డి 9డిశంబరం 30**



శ్రీ సమ్మక్క సారలమ్మ కీర్తి ప్రతిష్ఠలు మరింత పెరిగేలా జాతర నిర్వహిస్తాం అన్నారు, జాతర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని, అధికారుల సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

మంగళవారం తాడ్వాయి మండలం కల్వపల్లి నుండి ఊరట్టం వరకు రహదారి పనులను ,పరశీలించారు కల్వర్టు నిర్మాణ పనులను, ఊరట్టం కొండాయిరోడ్డును పరశీలించారు పనులుపటిష్టంగా చేయాలన్నారు ఈ రహదారిని పనులను, కల్వర్టు నిర్మాణాన్ని పరశీలించారు , అదేవిధంగా ఆలయ ప్రాంగణం ఫ్లోరింగ్ పనులను, పరశీలించారు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రాలతో కలిసి పరిశీలించారు. అనంతరం మేడారం హరిత హోటల్లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మేడారం జాతర అభివృద్ధి పనులను శాఖల వారీగా కూలంకషంగా పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ షిఫ్ట్ ల వారిగా సిబ్బందిని ఉపయోగిస్తూ యుద్ధ ప్రతిపాదికన పడలను పూర్తి చేయాలని, అధికారులు చిత్తశుద్ధితో మనస్ఫూర్తిగా పనిచేసే జాతరను విజయవంతం చేయాలని సూచించారు. గత జాతర కంటే భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. జాతర సమయంలో రెప్పపాటు సమయం కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, తాడ్వాయి, పసర మేడారం చుట్టుపక్కల 10 గ్రామాల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని జాతరకు వచ్చే రహదారులకు ఇరువైపులా బోర్ వెల్స్ చేతి పంపులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

జాతర సమయంలో క్యూలైన్స్ పాత్ర కీలకంగా ఉంటుందని, క్యూలైన్స్, షెడ్స్ నిర్మాణాలలో వేగం పెంచాలని అన్నారు. ములుగు ఘట్టమ్మ వద్ద నూతనంగా నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు కూడా త్వరితగతిని పూర్తి చేయాలని కొత్తూరు నార్లపూర్ రహదారి పనులు, గోవిందరాజుల పూజారుల కోసం ఊరట్టం

వద్ద నిర్మిస్తున్న వెయిటింగ్ హాల్ నిర్మాణ పనులు యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేయాలని అన్నారు.

ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చే భక్తులకు జాతర అనంతరం కూడా వచ్చే భక్తులకు నిరంతరం వైద్య సదుపాయాలు అందించాలని, జాతరకు వచ్చే రహదారుల జంక్షన్ లలో కూడా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్టాండ్, చిలకలగుట్ట, పార్కింగ్ స్థలాలు, ములుగు గట్టమ్మ వద్ద ఫీడింగ్ రూమ్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రేగ కళ్యాణి, ఆర్డీవో వెంకటేష్, డి.ఎస్.పి రవీందర్ ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వ చాటుకున్న మేడారం సమ్మక్క సారలమ్మ ఆటో యూనియన్ సభ్యులు

**తాడ్వాయి ( డిసెంబర్ 30డిడి 9 వార్త ) ;-**

ఊరట్టం గ్రామ పంచాయితి పరిధిలోని కన్నేపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పూనమ్ హరీష్ గారి కుమారుడు పూనెమ్ అక్షిత్ కుమార్ గారు ఇటీవల జ్వరం కారణంగా మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా 10000/అక్షరాల పది వేల రూపాయలు అందించిన సమ్మక్క సారలమ్మ ఆటో యూనియన్ సభ్యులు....

ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు గజ్జల రాజశేఖర్ , గజ్జల సంపత్ , నల్ల మొక్క శ్రీను , కడారీ మహేష్ , ఇస్రం రాజు , రాజు , నవీన్ , గోవర్ధన్ , వెంకన్న , సందీప్ , కార్తీక్ , భిక్షపతి , తదితరులు పాల్గొన్నారు.

